# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 165. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.15.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## శివసేన నేతపై కాల్పులు

చండీగఢ్ :అమృత్ తెలంగాణ: శివసేన జిల్లా అధ్యక్షుడిపై కొందరు వ్యక్తులు గురువారం రాత్రి కాల్పులు జరిపారు. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. గురువారం రాత్రి 10 గంటల సమయంలో శివసేన జిల్లా అధ్యక్షుడైన మంగత్ రాయ్ మంగ ఒక షాపు వద్ద పాలు కొంటున్నాడు. ఆ సమయంలోనే గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు బైక్‌పై అక్కడకు వచ్చి మంగత్ రాయ్‌పై కాల్పులు జరిపారు. అయితే అప్పుడు బుల్లెట్ ఆయన పక్కన ఉన్న 12 ఏళ్ల బాలుడికి తగిలింది. దీంతో వెంటనే మంగత్ రాయ్ అప్రమత్తమై.. అక్కడి నుంచి బైక్ పై పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే దుండగులు ఆయనను వెంబడించి.. మరోసారి కాల్పులు జరిపి అక్కడి నుంచి పారిపోయారు. రక్తం మడుగులో రోడ్డుపై పడిన మంగత్ రాయ్‌ను హాస్పిటల్‌కు తరలించారు. అయితే ఆయన అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

## జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ సభ్యులు జగదీశ్‌రెడ్డిపై ఏకపక్షంగా విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తి వేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను అవమానించలేదనీ, చట్టసభలంటే బీఆర్ఎస్‌కు ఎనలేని గౌరవమని గుర్తు చేశారు. తమ సభ్యుడు శాసనసభలో వ్యక్తిగతంగా దూషించినట్టు వీడియో ఉంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. స్పీకర్ దళితుడు కావడంతోనే గౌరవించటం లేదనే కొత్త వాదాన్ని తేవడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సభను, ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దళితులపై గౌరవంతోనే తమ పార్టీ దేశంలో ఎక్కడా లేని విధంగా నెక్లెస్ రోడ్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తివేసి సభను సజావుగా నడపాలని సూచించారు.

# స్వయం ఉపాధికి..రాజీవ్ యువ వికాసం

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల యాక్షన్ ప్లాన్**

**రూ.6 వేల కోట్లు కేటాయించనున్న ప్రభుత్వం**

**నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు ఛాన్స్**

**లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలపై కసరత్తు**

**ఐదేండ్లుగా కార్పొరేషన్ రుణాలకు విరామం**

**ఎన్నికల ముందు మంజూరైనా గ్రౌండింగ్‌కాని యూనిట్లు**




మెదక్ : అమృత్ తెలంగాణ:నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ పథకం గురించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఆయా సామాజిక తరగతుల నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం సబ్సిడీతో కూడిన బ్యాంకు లింకేజీ రుణాల్ని మంజూరు చేయనున్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది యువతకు రుణాలిచ్చేందుకు రూ.6 వేల కోట్ల నిధుల్ని కేటాయించారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో 4200 మంది వరకు నిరుద్యోగులకు రుణాలందనున్నాయి. రూ.3 లక్షల నుంచి ఐదు ఏడు లక్షల వరకు రుణాలిస్తారు. యూనిట్‌పై 35 శాతం వరకు సబ్సిడీ రూపంలో రాయితీ ఇవ్వనున్నారు.

రూ.6 వేల కోట్లతో రుణ ప్రణాళికలు

రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు రూ.6 వేల కోట్ల నిధుల్ని కేటాయించారు. బీసీ కార్పొరేషన్‌తోపాటు ఎంబీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్‌లకు రూ.2500 కోట్లు, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.2136 కోట్లు, మైనార్టీ కార్పొరేషన్‌కు రూ.800 కోట్లు, ఎస్టీలకు ట్రైకార్‌లో స్వయం ఉపధి కోసం రూ.657.76 కోట్ల చొప్పున నిధుల్ని కేటాయి స్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు ఆయా జిల్లాల్లోని జనాభాను బట్టి నిధులు కేటాయించనున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 4200 మంది యువతకు ఉపాధి కల్పించే అవకాశముంది.

15 నుంచి దరఖాస్తుల స్వీకరణ

రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్దిపొందేందుకు నిరుద్యోగ యువత నుంచి ఈ నెల 15 నుంచి దరఖాస్తుల్ని స్వీకరించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను సిద్దం చేసింది. నోటిఫికేషన్ విడుదల చేసి ఆ రోజు నుంచే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల్ని స్వీకరించనున్నారు. ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల్ని స్వీకరించి.. మే 31 వరకు పరిశీలిస్తారు. మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్దిదారుల ఫైనల్ జాబితాను విడుదల చేసి రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న మంజూరీ పత్రాల్ని పంపిణీ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. కార్పొరేషన్ల ద్వారా ఇప్పటి వరకు రుణాలు పొందని వారితో పాటు గతంలో లబ్దిపొంది ఐదేండ్లు దాటిన వాళ్లు కూడా దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారంటున్నారు. వయో పరిమితి కూడా 55 ఏండ్ల వరకు ఉండటంతో అందరికీ అవకాశం దక్కనుంది. కులం, ఆదాయం, విద్యార్హతలు, ఆధార్, అనుభవం వంటి పత్రాలతోపాటు యూనిట్ ప్రాజెక్టు రిపోర్టుతో దరఖాస్తు చేయాలి.

బ్యాంకు లింకేజీ రుణాలు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రాజీవ్ యువ వికాసం పేరిట అమలు చేయనున్న పథకంలో కనీసం రూ.3 లక్షల నుంచి ఐదు లక్షలపైనే రుణాలిస్తామని ప్రభుత్వం చెబుతోంది. యూనిట్ పెట్టాలనుకున్న నిరుద్యోగులు అందుకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టుతో స్థానిక బ్యాంకర్లను సంప్రదించాలి. రూ.3 లక్షల రుణంతో యూనిట్ నెలకొల్పితే సదరు లబ్దిదారుడికి రూ.1.80 లక్షలు సబ్సిడీగా ప్రభుత్వం ఇస్తుంది. రూ.5 నుంచి 7 లక్షల వరకు రుణం తీసుకుంటే ప్రభుత్వం నుండి రూ.3 లక్షల సబ్సిడీ అందుతుంది. సబ్సిడీ పోగా మిగతా రుణ మొత్తాన్ని బ్యాంకు లేదంటే లబ్దిదారుడి వాటా ధనంగా భరించాల్సి ఉంటుంది.

పాత, కొత్త వాళ్లందరికీ రుణాలివ్వాలి : అశోక్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సంగారెడ్డి

రాజీవ్ యువ వికాసం పథకంలో పాత, కొత్త వాళ్లందరికీ రుణాలివ్వాలి. గత ప్రభుత్వం చాలా ఏండ్లు కార్పొరేషన్లకు నిధులివ్వక రుణాలు మంజూరు కాలేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు దళితబంధు, బీసీబంధు, ఇతర కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసినా గ్రౌండింగ్ చేయలేదు. అంతకు ముందు రుణాలిచ్చినా సబ్సిడీ గ్రాంట్ విడుదల చేయలేదు. అలాంటి వాళ్లకూ రాజీవ్ యువవికాసంలో అవకాశమివ్వాలి. షరతుల్లేకుండా రుణాలిచ్చేందుకు బ్యాంకర్లకు ఆదేశాలివ్వాలి.

# నారాయణపేట ముడమాల్ 'నిలువురాళ్లకు' యునెస్కో జాబితాలో చోటు




ముడుమాల్: అమృత్ తెలంగాణ:తెలంగాణ రాష్ట్రంలోని నారా యణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమాల్‌లోని నిలువురాళ్లకు యునెస్కో ప్రపంచ వారసత్వ హౌదా తాత్కాలిక జాబితాలో చోటు దక్కింది. పారిస్‌లోని యునెస్కో భారతదేశ శాశ్వత ప్రతినిధి బృందానికి ఈ సమాచారం ఇచ్చింది. అశోక శాసన ప్రదేశాలు, 64 యోగిని దేవాలయాలు సహా భారత్‌లోని ఆరు వారసత్వ ప్రదేశాలు యునెస్కో ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు సంపాదించినట్టు బృందం పేర్కొంది. ముడుమాల్ లో ఉన్న ఈ నిలువురాళ్లు ఆదిమ మానవుల ఖగోళ పరిజ్ఞానానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తు న్నాయి. శిలాయుగంలోనే వాతావరణ మార్పులు, రుతువులు, కాలాలను గుర్తించడానికి ఆదిమ మానవులు ఏర్పాటు చేసుకున్నట్టు చారిత్రక పరిశోధకులు పేర్కొంటున్నారు. యునెస్కో గుర్తింపు కోసం దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, తెలంగాణ హెరిటేజ్‌శాఖ కృషి చేస్తున్నాయి. గతంలో వరంగల్‌లోని రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపు లభించిన విషయం తెలిసిందే. ఈ నిలువురాళ్లు శిలాయుగానికి సంబంధించిన ఆనవాళ్లని చారిత్రక పరిశోధకులు చెబుతున్నారు. దాదాపు 80 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతంలో 100 వరకు గండ శిలలు ఉండగా.. ఒక్కొక్కటి 12 నుంచి 14 అడుగుల ఎత్తు వరకు ఉన్నాయి. చిన్న, చిన్న రాళ్లు మరో రెండువేల వరకు ఉంటాయి. అయితే, వీటిని వాతావరణంలో మార్పులు, కాలాలను గుర్తించేందుకు నిలువురాళ్లను ఓ క్రమంలో ఏర్పాటు చేసినట్టు పరిశోధకులు పేర్కొన్నారు. ఆకాశంలో నక్షత్రాలను చూసి దిక్కులను, సమయాన్ని కచ్చితంగా గుర్తించేందుకు ఓ రాయిపై సప్తర్షి మండలాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ నెల 7న ఆయా ప్రదేశాలను తాత్కాలిక జాబితాలో చేర్చినట్టు యునెస్కో లేఖ రాసింది. ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చాలంటే.. ప్రపంచ వారసత్వ కేంద్రం తాత్కాలిక జాబితాలో చేర్చడం తప్పనిసరి. ఈ తాత్కాలిక జాబితాలో చేర్చబడిన ప్రదేశాల్లో ఛత్తీస్‌గఢ్‌లోని కంగేర్ వ్యాలీ నేషనల్ పార్క్, తెలంగాణలోని ముడుమాల్ మెగాలిథిక్ మెన్హిర్, పలు రాష్ట్రాల్లో నిర్మించిన అశోక శాసన ప్రదేశాలు, చౌసత్ యోగిని దేవాలయాలు, ఉత్తర భారతదేశంలోని గుప్త దేవాలయాలు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని బుందేలాస్ రాజభవనాలు, కోటలు ఉన్నాయి.

# కాగితాల్లోనే మిగులు విద్యుత్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఉత్తర, దక్షిణ ప్రాంతాల విద్యుత్ పంపిణీ సంస్థలు 2025-26 వార్షిక ఆదాయ అవసరాల ప్రతిపాదనల్ని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ)కి సమర్పించాయి. దీనిపై స్టేక్ హెూల్డర్ల నుంచి అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఆహ్వానించారు. వచ్చిన పిటీషన్లకు డిస్కంలు సమాధానాలు పంపాయి. ఆ సమాధానాలే ఇప్పుడు చిత్ర విచిత్రంగా ఉన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఆదాయ లోటు రూ.20,151 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అదే సమయంలో రాష్ట్రంలో మిగులు విద్యుత్ అద్భుతంగా ఉంటుందని లెక్కల్లో చూపారు. రాష్ట్రంలో మొత్తం 1,23,631 మిలియన్ యూనిట్ల విద్యుత్ లభ్యత ఉన్నదనీ, దానిలో 95,127 మి.యూ., మాత్రమే వినియోగం అవుతాయనీ, మరో 28,504 మి.యూ., మిగులు ఉంటుందని లెక్కలు కట్టారు. దాదాపు 30 శాతం మిగులు విద్యుత్ ఉంటే, ఆదాయలోటు ఎందుకొస్తుందని విద్యుత్‌రంగ నిపుణులు ఎమ్ వేణుగోపాలరావు ప్రశ్నించారు. దానికి డిస్కంలు ఇచ్చిన సమాధానం 'ఏవేవో అనుకుంటాం అవన్నీ జరుగుతాయా ఏంటి? అని అదేదో సినిమాలో డైలాగ్ చెప్పినట్టు గమ్మత్తుగా జవాబు ఇచ్చారు. "భవిష్యత్‌లో రానున్న విద్యుత్ ప్లాంట్లు, స్వల్ప, దీర్ఘకాల విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, థర్మల్ కేంద్రాల విద్యుదుత్పత్తి సామర్థ్యం (ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్), స్వల్పకాలిక విద్యుత్ కొనగోళ్లు, అమ్మకాలు వంటి అనేక అంశాలతో తాము ఏఆర్ఆర్‌లో పేర్కొన్న లెక్కల ప్రకారం అంత మిగులు ఉండొచ్చు ఉండకపోవచ్చు" అని సశేష సమాధానం ఇచ్చారు. మరి డిస్కంల నష్టాలు, అప్పుల సంగతి ఏంటి అని మరో అర్జీదారు ప్రశ్నిస్తే కేంద్రప్రభుత్వం ప్రకటించిన 'ఉదరు' స్కీం సొమ్ము మొత్తం అణాపైసలతో సహా రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు ఇచ్చేసిందని చెప్పారు. మరి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహజ్యోతి పథకం బకాయిలు ఏమన్నా ఉన్నాయా అంటే అబ్బే అలాంటిదేం లేదు. ప్రభుత్వం అప్‌డేట్‌గా గృహజ్యోతి సొమ్మును ఇచ్చేస్తుందని చెప్పారు. మరి వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ బకాయిలు ఏమన్నా ఉన్నాయా అని అడిగితే 'అదేం లేదు. వాటిని కూడా ప్రభుత్వం ఠంచనుగా ఇచ్చేస్తుంది' అని చెప్పుకొచ్చారు. అన్నీ సక్కంగా ఉన్నాక, ఇంకా ఆర్థిక కష్టాలేంటి అని అడిగితే 'అదంతే' అనే సమాధానమే వస్తుంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో డిస్కంల ఆదాయ లోటు రూ.20,151 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అదే సమయంలో డిస్కంలకు వివిధ కేటగిరిల వినియోగదారుల నుంచి రూ.22,622.32 కోట్ల బకాయిలు రావల్సి ఉందని పేర్కొన్నారు. ఆ సొమ్ములో వివిధ ప్రభుత్వ శాఖల నుంచి రావల్సిన బకాయిలు అక్షరాలా రూ.11,756.25 కోట్లు ఉన్నాయని చెప్పారు. సర్కారు ఈ బకాయిలు చెల్లించేసి, రావల్సిన ఇతర బాకీలు వసూలు చేసుకుంటే, ఆదాయలోటు ఉండదు కదా! అంటే అవన్నీ రావద్దు అనే నిట్టూర్పే వినిపిస్తుంది.

ఇంకో విషయం 2024-25 నుంచి 2028-29 వరకు రిటైల్ వ్యాపారం ఏఆర్ఆర్‌ల దాఖలును 2024 సెప్టెంబర్ 18 తేదీనాడు టీజీఈఆర్సీకి సమర్పించారు. వాస్తవంగా వీటిని అంతకుముందు ఏడాది నవంబర్‌లో ఇవ్వాల్సిఉంది. ఆలస్యంగా సమర్పించినందుకు డిస్కంలు రూ.21.60 లక్షల్ని టీజీఈఆర్సీకి జరిమానాగా చెల్లించాయి. ప్రజలకు సంబంధంలేని అంశంలో ప్రజల నుంచి వసూలు చేసిన సొమ్మును జరిమానాగా ఎలా చెల్లిస్తారనే ప్రశ్నకు సమాధానం లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ హామీతో డిస్కంలు రూ.3,738 కోట్ల అప్పు చేశాయి. ఈ సొమ్మును విద్యుత్ కొనుగోలు చెల్లింపుల కోసం ఖర్చు చేశారు. వీటన్నింటిపై టీజీఈఆర్సీ ఈనెల 19న ఎన్పీడీసీఎల్ పరిధిలో, 21న ఎస్పీడీసీఎల్ పరిధిలో బహిరంగ విచారణలు నిర్వహించి, డిస్కంల వాస్తవ లెక్కల్ని తేల్చనుంది.

# కేసీఆర్‌ను ఏమైనా చేయాలని కుట్ర చేస్తున్నారా?




బంజారాహిల్స్ : అమృత్ తెలంగాణ: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌నుద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను ఏమైనా చేయాలని కుట్ర చేస్తున్నారా అని అనుమానం వ్యక్తం చేశారు. అనుమానాస్పద ఘటనలు జరిగితేనే డెడ్ బాడీలు మార్చురీకి వెళ్తాయన్నారు. మరి మార్చురీకి వెళ్తాయని సీఎం రేవంత్‌రెడ్డి అనడం ఏంటని ప్రశ్నించారు. తప్పుడు వాగ్దానాలను ప్రశ్నించినందుకా మార్చురీకి పోయేది? అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసినందుకా? అని నిలదీశారు. ఓ ఎమ్మెల్యే, సీఎం రేవంత్ రెడ్డి కలిసి కేసీఆర్‌ను హత్య చేయాలని కుట్ర చేస్తున్నారా అని ప్రశ్నించారు. మార్చురీ అని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. నోరు తెరిస్తే బూతులు మాట్లాడే ఏకైక సీఎం రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. ఇలాంటి భాషను పిల్లలు కూడా నేర్చుకుంటు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌పై మాట్లాడిన భాషపై డీజీపీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి డబ్బులు ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి కొన్నారని సాక్షాత్తు తోటి మంత్రి కోమటిరెడ్డినే అన్నారని గుర్తు చేశారు. 'నీ బ్లాక్ మెయిల్ ఏంటో మీ నాయకులకు తెలుసని' అన్నారు. ఆయన వెంట కార్పొరేటర్ వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లో ఖైరతాబాద్ సీనియర్ నాయకులు మన్నె గోవర్ధన్‌రెడ్డి సైతం ఫిర్యాదు చేశారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీని నాలుగున్నర గంటల పాటు ప్రశ్నించిన పోలీసులు



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: మొయినాబాద్ తొల్కట్ట గ్రామంలోని ఫామ్ హౌస్ లో కోడిపందేలు, కేసినో నిర్వహించిన వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు విచారించారుసుమారు నాలుగున్నర గంటలపాటు ఆయనను ప్రశ్నించారు. శ్రీనివాస్ రెడ్డి విచారణకు న్యాయవాదితో పాటు, తన ఫామ్ హౌస్ ను లీజుకు తీసుకున్న వ్యక్తిని తీసుకువచ్చినప్పటికీ వారిని పోలీసులు లోపలకు అనుమతించలేదు. గతనెల11న పోచంపల్లికి చెందిన ఫామ్ హౌస్ లో కోడిపందేలు, కేసినోనిర్వహిస్తున్నారనే సమాచారంలో పోలీసులు దాడి చేశారు. 61మందిపై కేసు నమోదు చేశారు. ఇదే కేసులో ఈరోజు ఫామ్‌హౌస్‌యజమానిఅయిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి విచారణకు హాజరయ్యారు.

# గ్రూప్-3 టాపర్ అర్జున్‌రెడ్డి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించిన రాతపరీక్షల ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) శుక్రవారం విడుదల చేసింది. 339.239 మార్కు లతో (హా.టి.నెం 2295819138) మెదక్ జిల్లా పాపన్న పేటకు చెందిన అర్జున్‌రెడ్డి టాపర్‌గా నిలిచారు. 331.299 మార్కులతో రెండో ర్యాంకు, 330.427 మార్కులతో మూడో ర్యాంకులో ఉన్నారు. 325.157 మార్కులతో మహిళల విభాగంలో ప్రథమ స్థానం సంపాదించారు. జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం ప్రకటించారు. గతేడాది నవంబర్ 17,18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా 1,401 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-3 రాతపరీక్షలను నిర్వహించామని తెలిపారు. గ్రూప్-3కి రాష్ట్రవ్యాప్తంగా 5,36,400 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారనీ, వారిలో 2,67,921 మంది పరీక్షలకు హాజరయ్యారని వివరించారు. 18,364 మంది ఓఎంఆర్ పత్రాలు చెల్లుబాటు కాదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జీఆర్ఎల్‌కు 2,49,557 మంది ఎంపికయ్యారని వివరించారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించామనీ, నిపుణుల కమిటీతో పరిశీలన చేయించామని తెలిపారు. ఆ కమిటీ సిఫారసులకు అనుగుణంగా తుది కీని రూపొందించి విడుదల చేశామని పేర్కొన్నారు. జీఆర్ఎల్, తుది కీతోపాటు మాస్టర్ ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశామనీ, అవి వచ్చేనెల 12 వరకు అందుబాటులో ఉంటాయని వివరించారు. వాటిపై అభ్యంతరాలను స్వీకరించ బోమని స్పష్టం చేశారు. జీఆర్ఎల్ ఆధారంగా అవసరమైన వారిని ధ్రువపత్రాల పరిశీలనకు ఆహ్వానిస్తామని తెలిపారు. అభ్యర్థులకు వ్యక్తిగతంగా, కమిషన్ వెబ్‌సైట్ ద్వారా సమాచారాన్ని అందిస్తామని పేర్కొన్నారు.

## గ్రూప్ - 2లో 18వ ర్యాంకు



పాపన్నపేటఅమృత్ తెలంగాణ: :గ్రూప్-3 స్టేట్ టాపర్‌గా మెదక్ జిల్లా పాపన్నపేటకు చెందిన అర్జున్ రెడ్డి అర్హత సాధించాడు. శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో ఆయన 339 మార్కులతో స్టేట్ ప్రథమ ర్యాంక్ సాధించాడు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ -2లో స్టేట్ 18వ ర్యాంక్ సాధించారు. అర్జున్‌రెడ్డి ఇంజినీరింగ్ చేసి, ప్రస్తుతంహవేలీ ఘనపూర్‌మండల రెవెన్యూకార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గాపని చేస్తూ,మెదక్‌కలెక్టర్‌కార్యాలయంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు.

# నిర్మల్ జిల్లాలో ఘనంగా హోలీ వేడుకలు...

## హోలీ సంబరాల్లో జిల్లా ప్రజలు




తన పదవ తరగతి మిత్రులచే సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి.



పిల్లలతో హోలీ సంబరాలు



హోలీ పండుగ సందర్భంగా కుబీర్ మండలం మాజీ ఎంపీపీ వడ్నం జ్యోతి నాగేశ్వర్ గార్లకు రంగులు పూస్తూ శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది.

నిర్మల్ జిల్లా మార్చ్ 14 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్ల కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో గ్రామాల్లో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్న ప్రజలు కుబిర్ మండల కేంద్రంలో మిత్రులతో పాల్గొన్న ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి, ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, కుబీర్ గ్రామంలో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. తన పదవ తరగతి మిత్రులతో కలిసి ప్రకృతితో కూడిన రంగులు ఒకరికొకరు పోసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అలికే దత్తాత్రి, కొత్తగొల్ల దత్తాత్రి, సంఘీ రాజశేఖర్, కందుర్ దిగంబర్, కోల్షిక్వార్ సతీష్, బోయిడి రవి, అలికే పోతన్న, మంగలి శ్రీనివాస్ పలువురు మిత్రులు ఎంతో సంబరంగా హోలీ పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మండల మాజీ ఎంపీపీ వడ్నం జ్యోతి నాగేశ్వర్ గార్లకు రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అదే విధంగా పలువురు బాలురు వారి ఇంటికి వెళ్లి రంగులు వేయగా విద్యార్థులకు న్యాచురల్ రంగులు వాడాలని, కెమికల్స్ తో కూడిన రంగులు వాడి అనారోగ్యాలకు గురికావద్దని విద్యార్థులకు తెలియజేశారు

# మా అమ్మ నాన్న ఫౌండేషన్ చేస్తున్న సేవలు అమోఘం.

## పిఏసీ ఎస్ వైస్ చైర్మన్ చాకేటి లస్మన్న......





నిరుపేదలకు అన్నదానం చేస్తున్న మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు

నిర్మల్ జిల్లా బైంసా మార్చ్ 14 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని వానల్పడ్ గ్రామంలో శుక్రవారం మా అమ్మ నాన్న ఫౌండేషన్ వారి ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో వానల్ పాడ్ గ్రామ సరిహద్దులో ఇటుక బట్టిల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మీర్జాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ చాకెటి లస్మన్న, హాజరై దాదాపు నిరుపేదలైన 50 మందికి అన్నదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత లి15 సం రాలుగా ఆంజనేయులు చేస్తున్న సేవలు అద్భుతమని..అదేవిధంగా 4 సం.. రాల క్రితం ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో ఇప్పటివరకు 22000 వేయిల మంది నిరుపేదలకు అన్నదానం చేయడం సామాన్య విషయం కాదని ఈయన నిరంతరం ఓ మహా యజ్ఞంలా కొనసాగిస్తున్న ఈ సేవాకార్యక్రమాలకు ప్రతిఒక్కరి సహాయ సహకారాలు అందచేయాలని కోరడం జరిగింది..ఈరోజు క్రీ.శే ఎస్.అమృత వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు ఎస్.రఘునాథ్ (రిటైర్డ్ ADA) ఆర్థిక సహాయంతో లి50 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది మునుముందు ఇంకా ఎందరో నిరుపేదలకు సాయం చేయాలని కోరుకుంటున్నాను

# హోలీ సంబరాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ.





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఉత్సాహంగా సిబ్బందితో కలిసి డాన్సులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మరియు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ పండుగ సందర్భంగా పోలీసు సిబ్బంది తో హోలీ సంబరాలు.

# జన్నారంలో హోలీ సంబరాలు

జన్నారం :అమృత్ తెలంగాణ: జన్నారం మండల కేంద్రం తోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామస్తులు మహిళలు యువత హోలీ సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం రోజున హోలీ సందర్భంగా పలు వ్యాపార సంస్థల యజమానులు బందు పాటించి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగ్గా జరుపుకునే ఏకైక పండుగ హోలీ, ప్రతి ఒకరి జీవితాలు రంగుల హరివిల్లులుగా విరజిల్లాలని పలువురు ఆకాంక్షించారు. హోలీ సంబరాలు చేస్తున్న అనంతరం యువకులు చాలామంది పక్కనే ఉన్న గోదావరి నదికి వెళ్లి స్నానాలు ఆచరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హోలీ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నారు.



# బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో హోలీ పండుగ సంబురాలు



హోలీ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో హోలీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపి రంగులు పూసిన కాంగ్రెస్ మావల మండలశ్రేణులు, యువజన కాంగ్రెస్ నాయకులు,

# గిరిజన క్యాంటీన్ ప్రారంభించి నేటితో సంవత్సరం


## విజయవంతంగా కొనసాగుతున్న గిరిజన క్యాంటీన్

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా.



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ఆధ్వర్యంలో గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన గిరిజన క్యాంటీన్ ను గత ఏడాది మార్చి 15, 2024 న రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ , ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటిడిఎ పిఓ మాట్లాడుతూ నేటి తో ఏడాది పూర్తయిందని అన్నారు. స్థానిక గిరిజన భవన్ లో గిరిజన క్యాంటీన్ లో ప్లేట్ మీల్స్ కేవలం రూ. 5 లకే మధ్యాహ్నం 12.00 గంటల నుండి 2.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందనీ, ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయడం వలన కొలాం గిరిజనులకు ఉపాధి లభించిందన్నారు. అలాగే చుట్టు ప్రక్కల గల గ్రామాల నుండి వివిధ రకాల పనుల కోసం వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యార్థం 5/- రూపాయలకే భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన గిరిజన క్యాంటీన్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.గిరిజన క్యాంటీన్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు 77,690 మంది భోజనం చేయడం జరిగిందని, 5 మంది సభ్యులతో JLG ఏర్పడిందన్నారు. ఇప్పటి వరకు వినియోగించిన సరుకుల వివరాలు బియ్యం'బియ్యాన్ని వినియోగించారు 160 క్వింటాళ్ల 16 టన్నులు బియ్యాన్ని వినియోగించడం జరిగింది. వెజిటబుల్స్ 80 క్వింటాళ్ల (పప్పులు - 60 క్వింటాళ్లు సుగంధ ద్రవ్యాలు దాదాపు 4 లక్షలు వరకు వినియోగించడం జరిగిందని అన్నారు. అదనపు పౌర సంబంధాల అధికారిణి ఉట్నూర్ చే జారీ చేయనైనది.

# ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల్లో రేపు (శనివారం)ఆర్టిఫీషియల్ ఇంటిలీజెన్స్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవం.జిల్లా పాలనాధికారి రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తలమడుగు మండలం దేవాపూర్ ప్రైమరీ స్కూల్ తెలుగు, ఉర్దూ మీడియం లో, కోడద్ ప్రైమరీ స్కూల్ లో అదిలాబాద్ అర్బన్ తాటిగూడ ప్రైమరీ స్కూల్ లో ప్రారంభించడం జరుగుతుంది . ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన రేపటి నుండి ప్రారంభించడం జరుగుతుందని, SCERT తెలంగాణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో (FLN) లో కృత్రిమ మేథను ఉపయోగించి బోధన ను మెరుగుపరచడానికి axl ,Ekstep ఫౌండేషన్ సహకారంతో పైలెట్ ప్రాజెక్టు గా జిల్లాలో 9 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించడం జరిగిందనీ, మొదటగా ఈనెల 15 రేపు శనివారం 4 ప్రైమరీ పాఠశాలలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని గూగుల్ మీట్ ద్వారా పలు సూచనలు సలహాలు చేశారు ఈ సందర్భంగా ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యాశాఖాధికారి, ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జిల్లా నుండి నలుగురికి ఇదివరకే రాష్ట్ర స్థాయిలో శిక్షణ తీసుకున్నారని తెలిపారు. , విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో భాషలో అభ్యసన సామర్థ్యాలు, అలాగే గణితంలో చతుర్విధ ప్రక్రియల్లో వెనకబాటు లోనే ఉంటున్నారని, ఈ క్రమంలో కృత్రిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆయా ప్రైమరీ పాఠశాలలో చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి , వారి వివరాలను రిజిష్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతీ పాఠశాలలో 5 కంప్యూటర్లను ఏర్పాటు చేయాలని విండోస్ 10 తప్పనిసరిగా ఇన్ స్టాల్ చేసుకోవాలనీ, ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. హెడ్ సెట్స్ పాఠశాలల్లో అందుబాటులో లేక పోవడం తో జిల్లా పాలనాధికారి హెడ్ సెట్స్ ను అందించారు. గూగుల్ మీట్ లో విద్యాధికారి ప్రణీత,meoలు మనోహర్, వెంకట్రావ్, క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, లీడీఎం , తదితరులు తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# ఎండలు ముదురుతున్న నేపథ్యంలో శనివారం నుంచి అంగన్వాడి కేంద్రాలకు ఒంటి పూట



అమృత్ తెలంగాణ: అంగన్వాడి కేంద్రాలను ఒంటి పూట నిర్వహించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలు మంత్రి సీతక్క ఆదేశాలతో పాఠశాలల తరహాలోనే అంగన్వాడీలకు రేపటి నుంచి ఒంటి పూట ఉదయం 8 గంటల నుంచి 12:30 వరకు అంగన్వాడి కేంద్రాలు

## హూలీ సంబరాలలో పాల్గొన్న అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మరియు జిల్లాకలెక్టర్ రాజర్షిషా,నూతన ఎస్పీ అఖిల్ మహాజన్







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ హెూలీ పండగ ప్రతి ఒక్కరి జీవితంలో వారి జీవితమంతా రంగులమయంగా ఉండాలని, ఎలాంటి కష్టాలు లేకుండా భగవంతుడు ప్రతి ఒక్కరిని సంతోషంగా ఉంచాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆకాంక్షించారులి హెూలీ పండుగ వేడుకలను శుక్రవారం పార్టీ శ్రేణులతో పాటు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెూలీ పాటలపై పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఎస్పీ అఖిల్ మహాజన్ కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు..

## 'హంటర్ కు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు

**జిల్లా పోలీసుశాఖకు విశేష సేవలందించిన "హంటర్ " (జాగిలం) అనారోగ్యంతో మృతి.**

**ఘననివాళి అర్పించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐ.పి.ఎస్.**

**పలు హత్య, దొంగతనాల కేసులను ఛేదించడంలో "హంటర్" విశేష ప్రతిభ.**





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా పోలీస్ శాఖకు విశేష సేవలందించిన 'హంటర్' అనే జాగిలం అనారోగ్యంతో మృతి చెందింది. నుంచి 'హంటర్' పలు నేర కేసుల్లో కీలక పాత్ర వహించిందని ఎస్పీ తెలిపారు. గురువారం మధ్యానం అనారోగ్యంతో మృతి చెందగా.. జిల్లా పోలీసు కార్యాలయంలో 'హంటర్' పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీసు శాఖకు 'హంటర్' చేసిన సేవలు వెలకట్టలేనివని.. చిరస్మరణీయమైన సేవలు అందించిందని ఎస్పీ కొనియాడారు. జాగిలం మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు పోలీసు అధికారులు, సిబ్బంది మౌనం పాటించారు. బెల్జియం మలినోస్ జాతికి చెందిన జాగిలం 'హంటర్' మార్చ్ 11, 2021న జన్మించింది. రంగారెడ్డి జిల్లాలోని కెనైన్ ట్రైనింగ్ సెంటర్ ఐఐటీఏ మొయినాబాద్‌లో 8 నెలల శిక్షణ పూర్తి చేసుకుంది. శిక్షణ సమయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి, నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో ఫిబ్రవరి 01, 2022 నుంచి నేర విభాగంలో విధులు నిర్వర్తిస్తు, VIP, VVIP బందోబస్తులో విధులు నిర్వర్తిస్తు, పలు హత్య, దొంగతనాల కేసులను ఛేదించడంలో 'హంటర్' ప్రతిభ కనబరిచింది. విధి నిర్వహణలో మాత్రమే కాకుండా పలు జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొని ప్రతిభ చాటింది. 'హంటర్ కు పోలీసు లాంఛనాలతో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు ప్రేమ్ కుమార్, కృష్ణ, ఆర్ఐలు రాంనిరంజన్, శేఖర్, రమేష్, ఎస్ఐ లింబాద్రి, ఆర్.ఎస్ఐ లు, జాగిలంల సంరక్షకులు, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు

## హెూలీ సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లను సిబ్బందితో కలిసి పరిశీలించిన జిల్లా ఎస్పీ

**డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని సూచన.**

**పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై అధికారులు అడిగి తెలుసుకున్నారు.**

**త్వరలోనే శాశ్వత పరిష్కారం. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**









అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ హెూలీ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్క పోలీస్ అప్రమత్తమే విధులను నిర్వర్తించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లను పరిశీలించి, ప్రమాదాలు చోటు చేసుకోకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహిస్తూ ఉండాలని తెలియజేశారు. హెూలీ సందర్భంగా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలని ఇతరులను అనుమతి లేకుండా రంగులు పూయడం లాంటివి నిర్వహించకూడదని తెలిపారు. వాహనదారులపై రంగులు వేయడం లాంటివి చేయకూడదని తెలిపారు. పట్టణంలోని వినాయక చౌక్, అబ్దుల్లా చౌక్, గాంధీచౌక్ అంబేద్కర్ చౌక్, శివాజీ చౌక్ ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్ సమస్యపై తెలుసుకున్నారు త్వరలోనే వాటికి అందరి సంఘీభావంతో శాశ్వత పరిష్కారం అందించనున్నట్లు తెలిపారు. హెూలీ సందర్భంగా పురస్కరించుకొని తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి కదలికలను గమనించాలని తెలియజేశారు. వాగులు చెరువులు నదులలో ఈతరానివారు వెళ్లకపోవడం శ్రేయస్కరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, పట్టణ సీఐ లు సునీల్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ ముసుగులో గంజాయి అమ్మకాలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గంజాయి మాఫియాపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నా అది పలు కొత్త మార్గాలను ఎంచుకుని తన దందాను కొనసాగిస్తోంది. రాష్ట్రంలో ఈ అక్రమ వ్యాపారానికి కేంద్రంగా ఉన్న ధూల్‌పేట కార్పొరేట్ హంగులను అందిపుచ్చుకుని తన వ్యాపారాన్ని గుట్టు చప్పుడు కాకుండా నడిపిస్తోంది. తాజాగా ఎక్సైజ్ ఎస్టీఎఫ్ అధికారుల దాడుల్లో ఈ అక్రమ దందా వెలుగు చూసింది. లోయర్ ధూల్‌పేటలోని మల్చిపూరాలో ఐస్ క్రీమ్ పార్లర్ నిర్వహిస్తున్న సత్యనారాయణ సింగ్ అనే వ్యక్తి గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారంతో అధికారులు దాడి చేసి వంద గంజాయి కుల్ఫీ చాక్లెట్లు, 72 బర్ఫీ స్వీట్లు స్వాధీనం చేసుకున్నారు.

నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి అంజిరెడ్డి తెలిపారు.

## హెూళీకి భారీ బందోబస్తు




భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి పట్టణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విగాథం కలగకుండా మసీదు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మసీదు చుట్టు రక్షణగా పరదాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం హెూలీ వేడుక కావడం, నమాజ్ వేడుకలు నిర్వహించనుండడంతో పోలీసు అధికారులు పకడ్బందీ చర్యలను చేపట్టారు. గురువారం నుంచి భువనగిరి పట్టణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని మసీదులపై రంగులు పడకుండా,

ఉద్రిక్తతలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ప్రార్ధనలు లోపు హెూలీ వేడుకలను పూర్తి చేసుకోవాలని ఇప్పటికే అధికారులు శాంతి కమిటీలో సమావేశంలో నిర్వహించారు.

## నరేంద్ర మోడీ ఎర్ర జెండా లేకుండా చేస్తాననడం తగదు




హుస్నాబాద్ :అమృత్ తెలంగాణ: దేశంలో 2026 నాటికి ఎర్ర జెండాలను నామరుపాలు లేకుండా చేస్తామనడం బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గుట్టల్లో అనభేరి సింగిరెడ్డి అమరుల 77వ వర్ధంతి సందర్భంగా అసువులు బాసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు భూషణ గట్లల్లో అమరులైన అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డితో పాటు మరో 10 మంది అమరుల సమాధుల వద్ద పూలమాలలు వేసి చాడ వెంకటరెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లేకుండా నేడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదన్నారు.గత బిఆర్ఎస్ కెసిఆర్ పాలనలో తెలంగాణ సాయుధ పోరాట యోధులకు, తెలంగాణ ఉద్యమ కారులకు అన్యాయం చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి పాలనలొ తెలంగాణ సాయుధ పోరాట యోధులకు ఉద్యమ కారులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సాయుధ పోరాట యోధుల పేరు చరిత్ర పుటల్లో లిఖించే విదంగా హైదరాబాద్ లో అమరవీరుల స్మృతి వనం విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను సీఎం రెవంత్ రెడ్డి అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, మండల కార్యదర్శి గడిపె మల్లేశ్, జాగీర్ సత్య నారాయణ, యెడల వనేష్ కిష్టపురం లక్ష్మణ్, అందే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదని గురై యువకుడు మృతి

తొగుట :అమృత్ తెలంగాణ: ప్రమాదవశాత్తు బైకు చెట్టుకు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వెంక ట్రావుపేట గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన విరాల ప్రకారం గ్రామానికి చెందిన బెజ్జనమైన కిష్టయ్య పెద్ద కుమారుడు ప్రశాంత్ (28) రోడ్డు పక్కన బైకు చెట్టుకు ఢీకొని మృతి చెందాడు. సాయంత్రం ద్విచ క్ర వాహనం మీద వెంకట్రావుపేట శివారులోని క్యాస భూమానంధం వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవ శాత్తు బైక్ చెట్టుకు డీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రశాంత్ ను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చిన్న వయసులోనే ప్రశాంత్ అకాల మరణం చెందడం జీర్ణించుకోలేక పోతున్నామని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేశారు. ప్రశాంత్ కు భార్య వర్షిణితో పాటు, కుమార్తె శన్విక కుమారుడు శశాంక్ ఉన్నారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వారి కుటుంబాన్ని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించారు.

# సిఎం సారూ.. పట్టించుకోరూ..!

ఏలూరు : అమృత్ తెలంగాణ: కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి పది నెలలు గడుస్తోంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని రైతులు, ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంపై ఇప్పటికీ కదలిక లేకుండాపోయింది. శనివారం సిఎం తణుకు పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. జిల్లాలోని సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజానీకం కోరుకుంటున్నారు. ముఖ్యంగా ఆక్వా రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారు. రెండు జిల్లాల్లో దాదాపు 2.50 లక్షల ఎకరాల్లో రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. ఆక్వా సాగులో లక్షన్నర ఎకరాల్లో రొయ్యల సాగు ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆదాయం తెస్తున్న సాగులో ఆక్వా ఒకటి. ప్రస్తుతం ఆక్వా రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆక్వా మేతలు, మందుల ధరలు పెరిగిపోవడంతో పెట్టుబడి ఖర్చు పెరిగింది. ఎకరా రొయ్యల సాగుకు రూ.ఐదు నుంచి రూ.ఆరు లక్షల వరకూ ఖర్చవుతోంది. ధర స్థిరంగా లేకపోవడంతో ఆక్వా రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. వంద కౌంట్ ధర కిలో రూ.290 నుంచి అమాంతంగా రూ.230కు పడిపోయింది. దీంతో ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి. పదెకరాలు దాటితే విద్యుత్ సబ్సిడీ సైతం ప్రభుత్వం ఇవ్వడం లేదు. దీంతో తమ సమస్యలు పరిష్కరించాలని కొన్నిరోజులుగా ఆక్వా రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. తమ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సిఎంను ఆక్వా రైతులు కోరుతున్నారు.పరిశ్రమల కాలుష్యంతో తీవ్ర సమస్యలు..డెల్టా ఆధునికీరణ పూర్తి చేసేదెప్పుడో తణుకు నుంచి భీమవరం వరకూ ఉన్న దాదాపు 21 పరిశ్రమల నుంచి వస్తున్న కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వ హయాంలో తేల్చారు. పరిశ్రమల కాలుష్యం అరికట్టేందుకు అప్పట్లో కార్మికశాఖ మంత్రిగా ఉన్న పితాని సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు భీమవరంలో ప్రత్యేక సమావేశం సైతం నిర్వహించారు. యనమదుర్రు డ్రెయిన్‌ను ప్రక్షాళిస్తామని చెప్పారు. ఆక్వా, ఇతర పరిశ్రమల నుంచి వస్తున్న కాలుష్యం పంట కాలువల్లోకి చేరి తాగేందుకు గుక్కెడు నీళ్లు లేకుండాపోయాయి. కిడ్నీ, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలు సైతం జనాలను చుట్టుముడుతున్నాయి. టిడిపి కూటమి అధికారంలోకొచ్చి పది నెలలు గడుస్తున్నా కాలుష్యంపై దృష్టి సారించని పరిస్థితి నెలకొంది. పరిశ్రమల కాలుష్యంపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. గోదావరి డెల్టా పరిధిలో 5.29 లక్షల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేస్తున్నారు. గత ప్రభుత్వం డెల్టా ఆధునికీకరణను పూర్తిగా పక్కన పెట్టేసింది. దీంతో కాలువలు మెరకదేరిపోవడం, షట్టర్లు వంటివి పాడైపోవడం జరిగింది. దీంతో చిన్నపాటి వర్షాలకు సైతం రైతులు వేలాది ఎకరాల్లో పంటను కోల్పోతున్నారు. గడిచిన ఖరీఫ్‌లోనూ జిల్లాలో దాదాపు 30 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది సైతం ఇప్పటి వరకూ డెల్టా ఆధునికీకరణకు సంబంధించి టెండర్లు పిలవలేదు. ఇరిగేషన్ అధికారులు రెండు జిల్లాల్లో దాదాపు రూ.450 కోట్లకు సంబంధించిన పనులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఆమోదం తెలిపి పనులు సాగించాలని రైతులు కోరుతున్నారు. కోకో పంటకు సరైన ధరలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కౌలురైతులకు ప్రత్యేక చట్టం తెస్తామని చెప్పినా ఇప్పటికీ జరగలేదు. రెండు జిల్లాల్లో మూడు లక్షల మంది కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.కొల్లేరు సమస్యకు పరిష్కారం ఎప్పుడు? కొల్లేరు ప్రాంతంలో దాదాపు 120కుపైగా గ్రామాలు ఉండగా ఐదు లక్షలకుపైగా జనాభా ఉన్నారు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలని గత టిడిపి పాలనలో అసెంబ్లీలో తీర్మానం చేశారు. ఒక్క అడుగూ ముందుకు పడలేదు. సుప్రీంకోర్టు తీర్పు పేరుతో ప్రస్తుతం కొల్లేరులోని చేపల చెరువులకు అటవీ శాఖాధికారులు గండ్లు కొడుతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి. అంతేకాకుండా



2006లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో రైతులకు చెందిన 14 వేల ఎకరాల జిరాయితీ భూముల్లో చెరువులను సైతం గండ్లు కొట్టేసిన పరిస్థితి ఉంది. జిరాయతీ, ప్రభుత్వం ఇచ్చిన సొసైటీ భూములను తమకు అప్పగించాలని రైతులు కోరుతున్నారు. కొల్లేరు సరిహద్దులను తేల్చడంతోపాటు, మూడో కాంటూరుకు కుదించాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం కొల్లేరు సమస్యను ఎప్పటికి పరిష్కరిస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కొల్లేరులోకి సముద్రపు నీరు ఎగదన్ని తీవ్ర నష్టం జరుగుతోంది. దుంపగడప, మొల్లపర్రు, తడిపాక వద్ద మూడు రెగ్యులేటర్ల నిర్మాణానికి గత ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చింది. రూ.450 కోట్లు కేటాయించింది. పనులు మాత్రం ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం కొల్లేరు రెగ్యులేటర్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లావాసులు కోరుతున్నారు.పోలవరం నిర్వాసితుల పరిస్థితి ఏమిటి? పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో సర్వం కోల్పోతున్న నిర్వాసితుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికీ పూర్తిస్థాయిలో పునరావాస ప్యాకేజీ అందని పరిస్థితి. గత ప్రభుత్వం పునరావాస ప్యాకేజీ రూ.పది లక్షలు ఇస్తామని చెప్పింది. కూటమి ప్రభుత్వం మాత్రం ఇటీవల రూ.6.25 లక్షల చొప్పున మాత్రమే ప్యాకేజీ సొమ్ము జమ చేసింది. 2006లో సేకరించిన భూములకు రూ.ఐదు లక్షల చొప్పున పరిహారం ఇస్తామని చెప్పినా ఇవ్వని పరిస్థితి. 18 ఏళ్లు నిండిన యువతకు పరిహారం విషయంలో కోతలు పెట్టింది. భూమికి భూమి ఇంకా పూర్తిస్థాయిలో ఇవ్వలేదు. కాలనీల నిర్మాణం పూర్తి చేయలేదు. జులై, ఆగస్టులో విరుచుకుపడుతున్న గోదావరి వరదలకు ప్రతియేటా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 21 వేల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. వర్షాకాలం వచ్చేసరికి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందజేసి ఖాళీ చేయించాల్సి ఉంది. ప్రభుత్వం పోలవరం నిర్వాసితులకు కాంటూరుతో సంబంధం లేకుండా పూర్తిస్థాయిలో పరిహారం అందించాలని కోరుతున్నారు. ప్రభుత్వం నిర్వాసితులకు న్యాయం చేస్తుందా, లేదా అనే ప్రశ్న అందరినీ వెంటాడుతోంది.నేడు సిఎం పర్యటన సాగేదిలా..ప్రజాశక్తి %-% తణుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తణుకు పర్యటనకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఆయన శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు పట్టణానికి విచ్చేయనున్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లోగన్‌తో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. హెలీకాప్టర్‌లో చంద్రబాబు శనివారం ఉదయం ఎనిమిది గంటలకు తణుకు ఎస్ఎంవిఎం పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకుంటారు. అక్కడ స్వాగతం అనంతరం 8.21 నుండి 8.30 వరకు ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలతో సమావేశమవుతారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల నుండి రోడ్డు మార్గంలో 8.35కి పట్టణంలోని ఎన్‌టిఆర్ పార్కుకు చేరుకుని 9.10 వరకు పారిశుధ్య కార్మికులతో మాట్లాడతారు. 9.15కి జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలకు చేరుకుని 10.15 వరకు ప్రజావేదిక నిర్వహిస్తారు. 10.15కి జూబ్లీ రోడ్డులోని నూలి వారి లేఅవుట్‌కు చేరుకుని 11.20 వరకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో, 11.20 నుండి 11.50 వరకు జిల్లా అధికారులతో సమావేశమవుతారు. 12 గంటలకు పాలిటెక్నిక్ కళాశాలలోని హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 12.10కి హెలీకాప్టర్‌లో ఉండవల్లి బయల్దేరి వెళ్తారు.

# ఏప్రిల్ 3 నుంచి శ్రీపట్టాభిరామస్వామి బ్రహ్మోత్సవాలు



వాల్మీకిపురం అమృత్ తెలంగాణ: వాల్మీకిపురం పట్టణ నడిబొడ్డున వెలసి వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శ్రీ పట్టాభిరామస్వామి బ్రహ్మోత్సవాలను ఏప్రిల్ 2వ తేదీ నుంచి 11వ తేది వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం తిరుమలలో టిటిడి అధికారులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఏప్రిల్ 2న అంకురార్పణతో ప్రారంభమై 11న ముగుస్తాయి. 3వ తేదీ గురువారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి గజవాహనం, 4వ తేదీ శుక్రవారం ఉదయం ముత్యపుపందిరి వాహనం, రాత్రి హనుమంత వాహనం, 5వ తేదీ శనివారం కల్పవృక్ష వాహనం, రాత్రి సింహ వాహనం, 6వ తేదీ ఆదివారం ఉదయం సర్వభూపాల వాహనం, రాత్రి పెద్దశేష వాహనం, 7వ తేదీ సోమవారం ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, మోహినీ అవతారం, 8వ తేదీ మంగళవారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి 8 గంటల నుంచి కల్యాణోత్సవం, 11 గంటల నుంచి గరుడ వాహనం, 9వ తేదీ బుధవారం ఉదయం రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం, 10వ తేదీ గురువారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి అశ్వవాహనం (పార్వేట ఉత్సవం), 11వ తేదీ శుక్రవారం ఉదయం వసంతోత్సవం, మధ్యాహ్నం చక్రస్నానం, రాత్రి హంస వాహనం, ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. 12వ తేదీ రాత్రి పుష్పయాగం ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలుగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కుటుంబీకులు వ్యవహరించేవారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న శ్రీ పట్టాభిరామాలయాన్ని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చొరవతో 1997 ఫిబ్రవరి 23న తిరుమల తిరుపతి దేవస్థానమునకు అనుబంధ దేవాలయంగా చేర్చారు. ఆనాటి నుంచి నేటి వరకు టిటిడి ఆధ్వర్యంలో ప్రతి ఏటా శ్రీ పట్టాభిరామ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం : ఎస్పి



రాయచోటి. అమృత్ తెలంగాణ: ప్రతి ఒక్క మహిళ మొబైల్‌లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందగలరని ఎస్పి వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన శక్తి యాప్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కొరకు శక్తి యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఈయాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి ఒక్క మహిళ, గృహిణులు విద్యార్థులు, బాలికలు వారి యొక్క మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్ఒఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీసుస్టేషన్‌కు, డయల్ 112 నెంబర్‌కు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడతామని తెలిపారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, ఉద్యోగినులు, గృహిణులు అత్యవసర పరిస్థితుల్లో రక్షణ అవసరమైన వారు శక్తి యాప్ ద్వారా మరింత భద్రంగా ఉండగలరని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో పోలీస్ వారి యొక్క సహాయాన్ని పొందగలరని తెలిపారు.న మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ ఫిర్యాదులు, ఇబ్బందులపై పోలీసు వారి సహాయం కొరకు శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రతి ఒక్క మహిళ, విద్యార్థినులు, బాలికలు, ఉద్యోగినులు, గృహిణులు తమ మొబైల్ లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

# అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?




ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా. విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది. ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు %ఖీ%2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది. రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది. మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.

# అందరూ నా పనైపోయిందనుకున్నారు: సేతుపతి



విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి మహారాజా సినిమాకు ముందు హీరోగా చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతూనే వచ్చాయి. విడుదల1, విడుదల2కు పేరైతే వచ్చింది కానీ కమర్షియల్ గా మాత్రం ఆ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ అవలేదు. కానీ సేతుపతి విలన్ గా చేసిన సినిమాలు మాత్రం మంచి ఆదరణ పొందాయి. విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. అలాంటి టైమ్ లో సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చిన మహారాజా సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సేతుపతి కెరీర్ లోనే మహారాజా మైల్ స్టోన్ మూవీ అయిపోయింది. కెరీర్ ముగిసిందనే టైమ్ కు మహారాజా సినిమా తనను మళ్లీ నిలబెట్టిందని రీసెంట్ గా సేతుపతి ఓ వేడుకలో తెలిపారు. స్టార్ బోల్డ్ ట్రీట్ ఓ అవార్డు ఫంక్షన్ లో మహారాజా మూవీకి బెస్ట్ యాక్టర్ అవార్డు రాగా, అవార్డు తీసుకున్న తర్వాత సేతుపతి ఈ మూవీ గురించి మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. 2-3 ఏళ్లుగా తన నుంచి వచ్చిన సినిమాలేవీ బాగా ఆడలేదని, సరైన టైమ్ లో వచ్చిన మహారాజా తనను నిజంగానే మహారాజాను చేసిందని, ఈ మూవీకి ఇన్ని ప్రశంసలొస్తాయని ఊహించలేదని, చైనాలో ఎక్కువ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా మహారాజా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో ఎలాంటి సాంగ్స్, అనవసరమైన ఫైట్స్ లేకుండా కేవలం కథతోనే మహారాజా సినిమాను నడిపించాడు డైరెక్టర్ నిథిలన్. కథతో పాటూ సేతుపతి తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో సినిమాను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాడు. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా మహారాజా సినిమాకు మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇదిలా ఉంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. వచ్చిన కథలన్నీ ఒప్పుకోకుండా, బాగా నచ్చిన కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. కథ బాగుండి తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్నే ఎంచుకుని వాటిని మాత్రమే చేయాలని సేతుపతి నిర్ణయించుకున్నారట. ఇక మీదట రెగ్యులర్ గా ఉండే విలన్ పాత్రలకు కూడా సేతుపతి నో చెప్తాడని అంటున్నారు.

# శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!



కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ బోల్డ్ ట్రీట్ ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది.




# ఇస్మార్ట్ బ్యూటీ.. ఇచ్చి పడేస్తుంది..!



గ్లామర్ ఫీల్డ్ లో గెలవాలంటే వారికి తోచినట్టు కాదు ప్రేక్షకులకు నచ్చినట్టు ఉండాల్సి ఉంటుంది. ఎప్పుడూ కేవలం నటనతోనే ఆదరిస్తానంటే ఒప్పుకోరు హీరోయిన్ అన్నాక గ్లామర్ యాంగిల్ కూడా చూపించాల్సిందే. ఇప్పుడొస్తున్న భామల్లో అలా ఫిక్స్ అయి వచ్చే వారే ఎక్కువమంది ఉన్నారు. వారిలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. సుధీర్ బాబు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నభా మొదటి సినిమాతోనే తనలో నటిని పరిచయం చేసి మెప్పించింది. ఇక పూరీ చేతిలో పడ్డాక అమ్మడి ఫేట్ మారిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఊర మాస్ పాత్రలో నభా నటేష్ అదరగొట్టేసింది. ఆ సినిమాతో నభాకి రావాల్సిన క్రేజ్ వచ్చేసింది. అయితే అలా వచ్చిన ఆ పాపులారిటీని అమ్మడు సరిగా వాడుకోలేకపోయింది. యువ హీరోలతో సినిమాలైతే చేస్తుంది కానీ కథల సెలక్షన్స్ కుదరక అమ్మడు కెరీర్ లో డీలా పడ్డది. నితిన్ మాస్ట్రో తర్వాత చేతిలో సినిమాలేవి లేకపోయినా సోషల్ మీడియాలో రకరకాల ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది నభా నటేష్. క్రిస్ మస్ సందర్భంగా నభా నటేష్ మరోసారి తన లేటెస్ట్ ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. తొడల అందాలు కనిపించేలా అమ్మడు చేస్తున్న ఈ గ్లామర్ షో సోషల్ మీడియాలో అమ్మడి మైలేజ్ కి మంచి హైప్ ఇస్తున్నాయని చెప్పొచ్చు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com